క్లుప్తంగా

ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని కలిసిన నాయకులు



హైదరాబాద్‌లో రాజగోపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

నాగారం : ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు ఎమ్మెల్యేగా గెలుపొందిన కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డిని మండలానికి చెందిన యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి శాలువాలతో సన్మానించారు. అనంతరం పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఈదుల రమేష్‌చంద్ర, ఆకుల మహేష్, కామ గాని మధు, బైరబోయిన నగేష్, దొండ రాకేష్, బూడిద అశోక్, గంట మహేష్, నిమ్మల రవీందర్, కోటమర్తి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

రైతులకు గోవుల పంపిణీ



గోవులను పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

తిరుమలగిరి : జై భంజారా గోశాల ఆధ్వర్యంలో వెలిశాల గ్రామంలోని 10 మంది రైతులకు తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్వరరావు ఆదివారం గోవులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు గోవులను పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల వీరయ్య, రాధాకృష్ణ, దేవేందర్, రైతులు పాల్గొన్నారు.

ఫలితాలు విడుదల చేయాలి

మద్దిరాల : గత ప్రభుత్వం హయాంలో నిర్వహించిన ఉద్యోగ పరీక్షల ఫలితాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని బీఆర్ఎస్వీ మండల నాయకుడు భూతం సాగర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రూపు 4, జూనియర్ లెక్చరర్స్ పరీక్షల ఫలితాలను వెంటనే ప్రకటించాలని కోరారు. డీఎస్సీ, గ్రూపు2 పరీక్షలను వెంటనే నిర్వహించాలని అన్నారు. గ్రూపు 3 పరీక్షల డేట్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన కానిస్టేబుల్ పరీక్షల వివాదాలను త్వరగా క్లియర్ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు మహేందర్, రాము, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

ధనుర్మాస పూజలు



జాజిరెడ్డిగూడెంలోని దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి మహిళలు మంగళహారతులతో తరలివచ్చి కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో అర్చకులు అర్వపల్లి రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, మాలధారులు పాల్గొన్నారు.

శివస్వాముల ఇరుముడి

తిరుమలగిరి : తిరుమలగిరిలోని శివాలయంలో ఆదివారం శివ స్వాములు పడిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో శివ స్వాములు నాతి వీరమల్లు, ఉపేందర్, వెంకన్న, యాకయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలోని శివాలయంలో ఆదివారం శివస్వాములు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. మాల ధరించి 41 రోజులు పూర్తి కావడంతో ఆలయంలో శివ నామాన్ని స్మరిస్తూ.. హోమం, సహస్రనామార్చన, అభిషేకం, పుణ్యాహవాచకం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఇరుముడి కట్టుకొని శ్రీశైలం బయలుదేరారు. కార్యక్రమంలో శివస్వాములు హరికృష్ణ, నర్సయ్య, గణేష్, రమేష్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

నాగారం : మండల పరిధిలోని ఫణిగిరి శివాలయంలో శివస్వాములు ఆదివారం ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో శివస్వాములు గురుస్వామి నాతి వీరమల్లుగౌడ్, బాల్నే ఉపేందర్, శిగ యాకన్న, మాచర్ల నాగాచారి, పిట్టల యాకయ్య, సురేందర్‌నాయక్, భూతాల శంకర్ పాల్గొన్నారు.

పేద క్రైస్తవులకు దుస్తుల పంపిణీ

కోదాడఅర్బన్ : పట్టణంలోని నయానగర్‌లోగల బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆదివారం పెయిత్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పేద క్రైస్తవులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షుడు, పీఆర్‌టీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు బానోతు జగ్గునాయక్, చర్చి పాస్టర్ యేసయ్య, పాస్టర్ ప్రభుదాస్, మోజెస్, అజాయానంద్, రామకృష్ణ, రాంబాబు, స్టీఫెన్, గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.

వేధిస్తున్న ఉపాధ్యాయుల కొరత

- అర్వపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో 400 మంది విద్యార్థులు
- ఉపాధ్యాయులు, సిబ్బంది కొరతతో ఇబ్బందులు



అర్వపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల

అర్వపల్లి : ప్రతి ఏటా ఉత్తమ ఫలితాలు సాధిస్తూ అత్యధిక మంది విద్యార్థులు ఉండి నియోజకవర్గానికి ఆదర్శంగా నిలుస్తున్న అర్వపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, సిబ్బంది కొరత వేధిస్తోంది. ఈ పాఠశాలకు ఇక్కడి ప్రాంతంతోపాటు నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలంలోని వివిధ గ్రామాల విద్యార్థులు కూడా విద్యనభ్యసించడానికి వస్తున్నారు. అయితే మన ఊరు–మన బడితో పాటు వివిధ పథకాల కింద పాఠశాలలో తగిన వసతులు సమకూర్చుతున్నారు. కానీ విద్యార్థుల సంఖ్యకు తగిన విధంగా ఉపాధ్యాయులు లేకపోవడం ఇబ్బంది కలిగిస్తోంది. అలాగే అటెండర్, స్వీపర్, వాచ్‌మెన్ తదితర సిబ్బంది పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. దీంతో విద్యార్థుల చదువులకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి.

ఖాళీలు ఇలా..

అర్వపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడి పోస్టు ఖాళీగా ఉంది. అలాగే ఇంగ్లిష్ ఉపాధ్యాయుడి పోస్టు కూడా ఖాళీ ఏర్పడింది. వీటితో పాటు హిందీ, జీవశాస్త్రం, సాంఘిక శాస్త్రాల సబ్జెక్టులకు అదనపు ఉపాధ్యాయుల అవసరం ఏర్పడింది. అలాగే ఈ పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్ కూడా లేరు. ముఖ్యంగా అటెండర్, స్వీపర్, వాచ్‌మెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాచ్‌మెన్ లేక రాత్రి వేళల్లో ఆకతాయిలు పాఠశాలలో అనేక సమస్యలు సృష్టిస్తున్నారు. స్వీపర్ లేక పారిశుద్ధ్య సమస్య ఏర్పడుతోంది. అటెండర్ లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల వేళలో గంట కొట్టేవారు కూడా లేరు. పాఠశాలలో ఉపాధ్యాయులతో పాటు ఖాళీ పోస్టులను భర్తీ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి



పాఠశాలలో ఖాళీగా ఉన్న ఇంగ్లిష్, హిందీ, సోషల్, జీవశాస్త్రం సబ్జెక్టు ఉపాధ్యాయుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. అలాగే అటెండర్, స్వీపర్లను కూడా నియమించాలి. పాఠశాలలో ప్రతిరోజు గంట కొట్టడానికి ఇబ్బంది అవుతోంది.

– ఎ.నెహ్రూ, విద్యార్థి, 7వ తరగతి

ప్రతిపాదనలు పంపాం



అర్వపల్లి జెడ్పీహెచ్ఎస్‌తో పాటు మండల వ్యాప్తంగా పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి ప్రతిపాదనలు పంపాం. తాత్కాలికంగా ప్రాథమిక పాఠశాలల నుంచి ఇద్దరు ఉపాధ్యాయులను అర్వపల్లి జెడ్పీహెచ్ఎస్‌కు డిప్యుటేషన్ వేశాం. ఇతర సిబ్బంది పోస్టుల భర్తీ పై స్థాయిలో జరగాల్సి ఉంది.

– బాలునాయక్, ఎంఈఓ

ఎంపీల సస్పెన్షన్ అప్రజాస్వామికం



తిరుమలగిరిలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు యాదగిరిరావు

తిరుమలగిరి : పార్లమెంట్‌లో ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం అప్రజాస్వామిక చర్య అని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు విమర్శించారు. ఆదివారం తిరుమలగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్‌లో పొగ బాంబులు వేసిన వారికి ఎంట్రీ పాసులు ఇప్పించిన బీజేపీ ఎంపీపై చర్యలు తీసుకోకుండా ప్రతిపక్ష పార్టీల ఎంపీలను సస్పెండ్ చేయడం హేయమైన చర్య అన్నారు. ఎంట్రీ పాసులు ఇప్పించిన బీజేపీ ఎంపీపై విచారణ జరిపి శిక్షించాలని డిమాండ్ చేశారు. కేంద్రం ప్రభుత్వం సీబీఐ, ఈడీ, న్యాయ వ్యవస్థ, ఎలక్షన్ కమిషన్ లాంటి సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకొని తమకు అనుకూలంగా చట్టాలను మార్చుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక శక్తులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యుడు కడెం లింగయ్య, మండల కన్వీనర్ ఉప్పలయ్య, వెంకటయ్య, దామోదర్‌రెడ్డి, వనం సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

వామనాశ్రమ స్వామీజీకి ఘన స్వాగతం



స్వామీజీకి స్వాగతం పలుకుతున్న ఈగ దయాకర్ గుప్తా, భక్తులు

భానుపురి : కర్నాటక రాష్ట్రానికి చెందిన వైశ్య గురు మఠాధీశులు, వామనాశ్రమ మహా స్వామీజీ ఆదివారం సాయంత్రం సూర్యాపేటకు వచ్చిన సందర్భంగా ఆర్యవైశ్యులు, భక్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైశ్య గురు సేవా సమితి తెలంగాణ రాష్ట్ర కోశాధికారి ఈగ దయాకర్ గుప్తా మాట్లాడారు. వామనాశ్రమ స్వామీజీ ఆర్యవైశ్యుల ఐక్యత, అభివృద్ధి, ప్రపంచ శాంతి కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 102 శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయాల్లో కోటి పుష్పార్చన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా సోమవారం సాయంత్రం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి మాత ఆలయంలో లక్ష పుష్పార్చన జరిపినట్లు తెలిపారు. స్వాగతం పలికిన వారిలో శ్రీ వాసవీ మాత ఆలయం కమిటీ అధ్యక్షుడు సింగిరికొండ సురేందర్, ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు, కోశాధికారి పోలా రాధాకృష్ణ, ఫండ్ రైజింగ్ కమిటీ సభ్యులు సింగిరికొండ రవీందర్, తల్లాడ సోమయ్య, గుండా శ్రీధర్, తాళ్లపల్లి రామయ్య, ఆర్యవైశ్య ప్రముఖులు వెంకటేశం గుప్తా, మురళీధర్, శివకుమార్, రాజు, సురేష్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ చాలీసా పారాయణం



పారాయణంలో పాల్గొన్న భక్తులు

అర్వపల్లి : తిమ్మాపురంలోని సూర్యక్షేత్ర ఆవరణలో గుట్ట వెంట ఉన్న కార్యసిద్ధి వీరహనుమాన్ ఆలయంలో ఆదివారం హనుమాన్ చాలీసా పారాయణం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామికి పంచామృత అభిషేకాలు, హనుమద్ వ్రతం, పారాయణం, అలంకరణ, అర్చనలు, అష్టోత్తర పూజలు జరిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎండీ మీలా మహదేవ్, గుండా శ్రీనివాసులు, దేవరశెట్టి వెంకటేశ్వర్లు, గుండా యాదగిరి, గుండా చంద్రశేఖర్, గుండా రమేష్, గుండా ప్రభాకర్, హరినాథ్, తిరుపతయ్య, గణపురం నరేష్ పాల్గొన్నారు.

మృతుడికి నివాళి

మద్దిరాల : కుక్కడం గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు గొండ్యాల బసవయ్య ఆదివారం మృతి చెందాడు. దీంతో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట కుక్కడం సర్పంచ్ గుండ్ల కొమరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

రాజకీయ సంస్థగా మార్చింది బీఆర్ఎస్ పార్టీయే..



మాట్లాడుతున్న పబ్లిక్ క్లబ్ సభ్యులు

భానుపురి : పబ్లిక్ క్లబ్‌ను రాజకీయ సంస్థగా మార్చింది బీఆర్ఎస్ పార్టీయేనని పబ్లిక్ క్లబ్ సీనియర్ సభ్యులు నూకల సుదర్శన్‌రెడ్డి, ఫరిదోద్దీన్, శనగాని రాంబాబు, అబ్దుల్ రహీం, బైరు శైలేందర్ గౌడ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో క్లబ్ కార్యదర్శిగా కొప్పుల వేణారెడ్డి ఉన్నప్పుడు బ్యాంక్‌లో నిల్వ ఉన్న రూ.45 లక్షలను బ్యాంక్ అధికారులపై అధికార బలం ఉపయోగించి విత్ డ్రా చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఆరు సంవత్సరాలుగా ఆడిటోరియం కిరాయి ఎవరి జేబుల్లోకి వెళ్లిందో తెలపాలని అన్నారు. 2022లో పోలీసులతో నిర్బంధం చేసి కార్యదర్శిని, కమిటీని ఎన్నుకున్నారని తెలిపారు. పెద్దిరెడ్డి గణేష్ సెక్రటరీగా వచ్చిన తరువాత లోకల్ ఫండ్స్ ఏమైనా తీసుకువచ్చారా అని ప్రశ్నించారు. కేవలం వేణారెడ్డి, గన్నారెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప మీరు ఏమైనా చేసి ఉంటే నిరూపించుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ సభ్యులు ఎండీ ఫరిదోద్దీన్, అంజద్ అలి, ఎల్గూరి చంటిబాబు, పింగిగ విజయ్ కుమార్, గవ్వ కృష్ణారెడ్డి, కుమ్మరికుంట్ల లింగయ్య, ఖమద్దిన్, రుద్రంగి రవి, నాగుల వాసు, యలగందుల సాయినేత, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన రాముడి తలంబ్రాలు



అర్వపల్లి దేవాలయంలో అయోధ్య రాముడి తలంబ్రాల కలశాలతో జాగరణ కమిటీ సభ్యులు



పెన్‌పహాడ్‌లో పూజలు చేస్తున్న భక్తులు



నాగారం : ఫణిగిరి రామాలయంలో కలశాలను అందజేస్తున్న ధర్మ జాగరణ కమిటీ సభ్యులు

అర్వపల్లి : అయోధ్యలో రామాలయ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా పంపిణీ చేస్తున్న అక్షింతలు అర్వపల్లి దేవాలయానికి చేరగా వాటికి ఆదివారం దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం అక్షింతల కలశాలను మండల పరిధిలోని 17 గ్రామ పంచాయతీలకు పంపిణీ చేశారు. జనవరి 1 నుంచి 15 వరకు ఇంటింటికీ తిరిగి అక్షింతలు, కరపత్రాలు, స్వామి ప్రతిమలను పంపిణీ చేయనున్నట్లు జాగరణ కమిటీ సభ్యులు తెలిపారు. జనవరి 22న అయోధ్యలో రాముడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా అన్ని గ్రామాల్లో రామ నామ జపాలతో ఇళ్లలో దీపాలు వెలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుంచమర్తి సర్పంచ్ ఉగ్గం ఉపేంద్రలింగరాజు, ఆలయ అర్చకులు రాంబాబుఅయ్యంగార్, పవన్, జాగరణ కమిటీ సభ్యులు బొడ్డు అరుణ, శాగంటి నాగరాజు, మన్నె యాదగిరి, జాల ఏడుకొండలు, సంపతి శేఖర్, పాలబిందెల జాని, పి.సందీప్, డి.నర్సింహ, బి.నాగరాజు, ఎ.రాజశేఖర్, కె.నాగరాజు, జె.అనిల్, బి.జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్‌లో అక్షింతలకు పూజలు..

పెన్‌పహాడ్ : అయోధ్య రామ మందిరం నుంచి రాముడి అక్షింతలు ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి చేరాయి. ఈ సందర్భంగా అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్షింతలను మండలంలోని గ్రామాల దేవాలయాలకు, భక్తులకు పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాము, శ్రీనివాస్, లక్ష్మీకాంతరావు, వనమ్మ, రంగినేని నిర్మల, ప్రభావతి, దొంతగాని రాంబాబు, చల్లా సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాగారం : అయోధ్యలో జనవరి 22న జరిగే రామ మందిరం ప్రారంభోత్సవం, శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపనను పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా పంపిణీ చేస్తున్న అయోధ్య రాముడి తలంబ్రాలు ఇటీవల ఫణిగిరిలోని రామాలయానికి చేరాయి. ఈ సందర్భంగా తలంబ్రాలను ఆదివారం ధర్మ జాగరణ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని గ్రామాలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ధర్మ జాగరణ విభాగ్ సంయోజక్ బంటు శ్రీనివాస్, సర్పంచ్ గట్టు నర్సింహారావు, ఆలయ అర్చకులు కూరేశం సంతోష్‌కుమార్, ఆర్ఎస్ఎస్ కండ సంయోజక్ ఎల్సోజు అశోక్, ధర్మ జాగరణ సభ్యులు అలివేలుమంగ, బొడ్డు అరుణ, వీరబ్రహ్మాచారి, కళశాల దాత వంగూరి అంజియాదవ్, వెంకట్‌రెడ్డి, సోమిరెడ్డి, కన్నెబోయిన అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి దాతల చేయూత

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో దాతల సహకారంతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనుండటంతో ఆదివారం కొంతమంది దాతలు తమవంతు సాయాన్ని ప్రకటించారు. అర్వపల్లి రాంబాబుఅయ్యంగార్ రూ. 1,16,116, అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి రూ. 20,116, పుప్పాల అరుణ్ 5,116, అనిరెడ్డి రేణుకరెడ్డి రూ. 5,116, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్ 11,116, దాసరి సోమయ్య రూ.5,116, బింగి కృష్ణమూర్తి రూ. 10,016, తాటిపాముల జెలేందర్ రూ. 5,116, శిగ రవి రూ. 5,116, మీలా భిక్షం రూ. 10,116, నర్సింగ వెంకటేశ్వర్లు రూ. 10,116, నర్సింగ మహేష్ రూ. 5,116, లోడె సోమయ్య రూ. 5,116, శిగ నసీర్‌గౌడ్ రూ. 10,116, పున్న రాజు రూ. 5,116, పెద్ది శ్రీనివాస్ రూ. 5,116, కుంభం సత్తయ్య రూ. 5,116, పొగాకు పెద్ద కొమిరెల్లి రూ. 5,116, పున్న హరిప్రసాద్ రూ. 5,116, కాటబత్తిని శ్రీనివాస్ రూ. 5,116, వగలగాని వెంకన్న రూ. 5,116, సైదుల చిన్నరాములు రూ. 5,116, నర్సింగ కృష్ణమూర్తి రూ. 5,116, రాచర్ల సోమలింగం రూ. 5,116, నల్ల రామచంద్రయ్య రూ. 5,116, మేకల సత్యనారాయణ రూ. 10,116, తిరునగరి శేషయ్య రూ. 12,016, తిరునగరి నర్సయ్య రూ. 5,016 చొప్పున ఆలయ అభివృద్ధికి విరాళాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి భక్తమండలి సభ్యులు పాల్గొన్నారు.

వెదజల్లుడుపైనే రైతుల ఆసక్తి

- ఆత్మకూరు మండలంలో 370 ఎకరాలకు పైగా ఈ పద్ధతిలో సాగు
- కూలీల కొరత, ఖర్చును అధిగమించేందుకే నూతన విధానం



ఆత్మకూరు మండల కేంద్రంలో వెదజల్లుడు పద్ధతిలో సాగవుతున్న పొలం

ఆత్మకూర్ (ఎస్) : వరిసాగులో కూలీల కొరత, నాట్ల ఖర్చులను తగ్గించుకోవడానికి సంప్రదాయ నాట్లను వదిలి వెదజల్లుడు, డ్రమ్ సీడర్ పద్ధతులపై రైతులు అధికంగా దృష్టి పెడుతున్నారు. గత మూడు, నాలుగేళ్లుగా వెదజల్లుడు, డ్రమ్‌సీడర్ విధానంతో సాగు చేసిన పొలాలు మంచి దిగుబడిని అందించడంతో రైతులు ఈ వైపే మొగ్గు చూపుతున్నారు. ప్రస్తుతం 370 ఎకరాలకు పైగానే వెదజల్లుడు పద్ధతిలో వరి సాగు చేపట్టారు. కొద్దిమంది రైతులు మాత్రమే నారును సిద్ధం చేసుకుంటున్నారు.

ఎస్సారెస్పీ జలాలతో..

మూడేళ్లుగా ఆత్మకూరు మండల వ్యాప్తంగా వర్షాలు సమృద్ధిగా కురిశాయి. దీనికి తోడుగా ఎస్సారెస్పీ జలాలు రావడంతో చెరువులు, కుంటలు నిండి సమృద్ధిగా నీళ్లు లభ్యమయ్యాయి. ఈ క్రమంలో రైతులు మెట్టపంటలు సాగయ్యే భూములను వరి పొలాలుగా మార్చారు. దీంతో మండలంలో గతంలో కంటే రెట్టింపు విస్తీర్ణంలో వరి పంటలు సాగయ్యే అవకాశం ఉంది. కాగా ప్రస్తుతం పత్తి తీత, మిరప తోటలు వేరే పనులు ముమ్మరంగా ఉండడంతో కూలీల కొరత తీవ్రంగా ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు వెదజల్లే పద్ధతి, డ్రమ్ సీడర్‌లపై దృష్టి సారిస్తున్నారు. ఈ పద్ధతులతో సమయం ఆదా కావడంతో పాటు కూలీల ఖర్చు తగ్గుతుంది.

కేజ్‌వీల్స్‌తో దెబ్బతింటున్న రోడ్లు



దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు తిరగడంతో ధ్వంసమవుతున్న నాగారం రోడ్డు



నాగారం–తుంగతుర్తి బీటీరోడ్డు..

- పట్టించుకోని అధికారులు

నాగారం : బీటీ రోడ్లపై దమ్ముచక్రాల (కేజ్ వీల్స్)తో ట్రాక్టర్లను నడపవద్దని ప్రభుత్వం ఆంక్షలు విధించినా ట్రాక్టర్ల యజమానులు మాత్రం నిబంధనలను పాటించడంలేదు. ప్రస్తుతం యాసంగి సీజన్ కావడంతో రైతులు పొలాలను ట్రాక్టర్లతో దున్నిస్తున్నారు. దీంతో ట్రాక్టర్ల డ్రైవర్లు రైతుల పొలాల్లోకి వెళ్లే సమయంలో నిబంధనలకు విరుద్ధంగా తమ ట్రాక్టర్లకు కేజ్ వీల్స్ బిగించుకొని బీటీ రోడ్లపై తిరుగుతున్నారు. ఫలితంగా రోడ్లు గీతలమయంగా మారి, పూర్తిగా దెబ్బతింటున్నాయి. నాగారం–తుంగతుర్తి ప్రధాన రహదారిని రెండేళ్ల క్రితమే నూతనంగా డబుల్‌రోడ్డుగా నిర్మించారు. ఈ రోడ్డుపై కేజ్ వీల్స్ తిప్పుతుండటంతో రోడ్డు దెబ్బతింటుంది.

నిబంధనలు బేఖాతరు..

పంచాయతీరాజ్‌శాఖ అధికారులు పొలాలు దున్నే కేజ్ వీల్స్‌తో ట్రాక్టర్లను రోడ్లపై తిప్పితే రూ.5,000 జరిమానా విధిస్తామని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అలాగే ట్రాక్టర్ పట్టుబడితే జరిమానాతో పాటు బాధ్యులపై పోలీస్‌స్టేషన్‌లో కేసులు కూడా నమోదు చేస్తామని ఆ బోర్డులపై రాయించారు. కానీ ట్రాక్టర్ల యజమానులు మాత్రం నిబంధలను బేఖాతరు చేస్తూ బీటీ రోడ్లపై ట్రాక్టర్లను కేజ్ వీల్స్‌తో తిప్పుతున్నారు. బీటీరోడ్లపై కేజ్ వీల్స్ తిప్పవద్దంటూ ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు ప్రస్తుతం మండలంలో ఒకటి, రెండు చోట్ల మినహా మరెక్కడా కనిపించడంలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లపై దమ్ముచక్రాలతో ట్రాక్టర్లను నడిపే వారిపై చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

చర్యలు తీసుకోవాలి



కేజ్ వీల్స్ తగిలించుకొని బీటీ రోడ్లపై ట్రాక్టర్లతో తిరిగితే జరిమానాతో పాటు కేసులు నమోదు చేయాలి. డాంబర్ రోడ్లపై కేజ్ వీల్స్‌తో ట్రాక్టర్లు తిప్పుతుండటంతో రోడ్లు పూర్తిగా దెబ్బతింటున్నాయి. అధికారులు స్పందించి రోడ్ల వెంబడి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి. ట్రాక్టర్ల యజమానులకు అవగాహన కల్పించాలి.

– ఎస్.కె.వలీ, శాంతినగర్

సెలవు దినంగా ప్రకటించాలి

నూతనకల్ : గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని ఫిబ్రవరి 15వ తేదీని ప్రభుత్వం అధికారికంగా సెలవు దినంగా ప్రకటించాలని సేవాలాల్ సేవా సంఘం జిల్లా నాయకుడు గుగులోతు కోటేష్‌నాయక్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. గిరిజనులు సేవాలాల్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సంఘం నాయకులు లావుడ్యా నర్సింహ, వెంకన్న, కృష్ణ పాల్గొన్నారు.

గుడిసె దగ్ధంపై పంచనామా



చీదెళ్లలో సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో కొండమీది వెంకన్నకు చెందిన పూరి గుడిసె ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌కు గురై శనివారం రాత్రి దగ్ధమైంది. దీంతో ఆదివారం సంఘటన స్థలాన్ని తహసీల్దార్ మహేందర్‌రెడ్డి పరిశీలించి పంచనామా నిర్వహించారు. అదే విధంగా ఎంపీపీ నెమ్మాది భిక్షం, సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డిలు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి బాధిత కుటుంబానికి రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బిజిగ గోపి, పంచాయతీ కార్యదర్శి సంజయ్, గుడిపూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

వన నర్సరీల్లో ఎదుగుతున్న మొక్కలు

అర్వపల్లి : తెలంగాణకు హరితహారానికి సంబంధించి వన నర్సరీల్లో పెంచుతున్న మొక్కలు ఎదుగుతున్నాయి. జాజిరెడ్డిగూడెం మండలంలో ఈ విడతలో సుమారు 1.70 లక్షల మొక్కలను పెంచుతున్నారు. అయితే నర్సరీలనందు సంచుల్లో ఇటీవల మట్టి నింపి విత్తనాలు నాటగా ప్రస్తుతం మొక్కలు ఎదుగుతున్నాయి. ఈ మొక్కలు 20 సెంటీమీటర్ల పొడవు వరకు ఎదిగాయి. నాటిన మొక్కల్లో 80 శాతం వరకు ఎదిగాయి. మిగిలిన సంచుల్లో మళ్లీ విత్తనాలు నాటారు. గ్రామ పంచాయతీకి 10 వేల చొప్పున మొక్కలు పెంచుతున్నారు. అయితే నిత్యం పంచాయతీ కార్యదర్శులు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్‌లు నర్సరీల్లో సంరక్షణ పనులు చేపడుతున్నారు. ఎంపీడీఓ, ఏపీఓ, ఎంపీఓలు నర్సరీలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. కానుగ, మునగ, అడవితంగెడి, చీమతంగెడి, దానిమ్మ, జామతో పాటు పూలు, పండ్లు, నీడనిచ్చే మొక్కలను పెంచుతున్నారు.



రామన్నగూడెంలో పెరుగుతున్న మొక్కలు



జాజిరెడ్డిగూడెంలో ..

ఆర్థికసాయం అందజేత



పరామర్శిస్తున్న మృతుడి స్నేహితులు

తుంగతుర్తి : అన్నారం గ్రామానికి చెందిన మరికంటి జనార్దన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా నూతనకల్ జెడ్పీహెచ్ఎస్ 1996–97 టెన్త్ బ్యాచ్‌కు చెందిన స్నేహితులు ఆదివారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, క్వింటా బియ్యం, రూ.65,000 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో జాజుల వీరయ్య, నాగమల్లు, కృష్ణారెడ్డి, ఉపేందర్‌రెడ్డి, సైదులు, రమేష కేశవాచారి పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

మునగాల : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక కెనరా బ్యాంక్ మేనేజర్ నాతాల మధుసూదన్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా నర్సింహాపురంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యశాఖ, పోస్టల్ శాఖ, గ్యాస్ ఏజెన్సీలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కనగాల నారాయణ మాట్లాడారు. 2013నుంచి దేశంలో ప్రధాని నరేంద్రమోదీ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కారింగుల నాగమణి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సామాజిక ఉద్యమకారులు వేమూరి సత్యనారాయణ, బీజేపీ మండల అధ్యక్షుడు భద్రంరాజు కృష్ణప్రసాద్, గ్రామ అధ్యక్షుడు కోదుమూరి రామకృష్ణ పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాముల పడిపూజ



పడిపూజలో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు

తిరుమలగిరి : తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన దన్వాయి శ్రీధర్ ఆధ్వర్యంలో ఆదివారం అయ్యప్ప మాలధారులు పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు శేఖర్, భాస్కరాచారి, శ్రీనివాస్, గంగాధర్, వెంకన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.